www.vaarthavedhikasurya.com
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 162 | మంగళవారం | 08, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# ట్రంప్ దెబ్బకు షేర్స్ క్రాష్

- ట్రంప్ టారిఫ్‌లతో ఆర్థిక మాంద్యం భయాలు
- గ్లోబల్ మార్కెట్లు భారీ పతనం
- ఒక్క రోజే 2,227 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- ఇన్వెస్టర్ల సంపద రూ.14 లక్షల కోట్లు ఆవిరి
- పది సెకండ్లలోనే 3వేల పాయింట్లకు పైగా పడిపోయిన సెన్సెక్స్
- ఆ తరువాత కోలుకొని 73,137 పాయింట్ల వద్ద ముగిసిన సెన్సెక్స్
- ఐటి, బ్యాంకింగ్, బీమా, ఆటో మొబైల్షేర్లకు భారీ నష్టం
- ఆసియా, ఐరోపా సూచీలు ఆగమాగం మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు డౌన్ జపాన్ నిక్కీ
- 8.4శాతం, సింగపూర్ స్ట్రెయిట్ టైమ్స్
- 8 శాతం, హాంగ్‌కాంగ్ హాంగ్‌సెంగ్
- 15.24 శాతం, దక్షిణకొరియా కోస్పీ
- 5.89 శాతం ధమాల్

- అమెరికా ప్రతీకార సుంకాలతో చిగురుటాకులా వణికిన ప్రపంచ స్టాక్ మార్కెట్లు
- ఆర్థికమాంద్యం భయాలతో భారీగా పతనం ఒక్కరోజే 2,227 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- ఇన్వెస్టర్ల సంపద రూ.14లక్షల కోట్లు ఆవిరి



**ముంబై:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లతో ప్రపంచ మార్కెట్లు గజగజ వణుకుతున్నాయి. వాణిజ్య యుద్ధం ఆందోళనలు, యుఎస్‌లో మాంద్యం భయాల కారణంగా భారత్‌తో పాటు గ్లోబల్ మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. భారత స్టాక్‌మార్కెట్లు ఈ సంవత్సరం రెండో అతిపెద్ద పతనాన్ని చవిచూశాయి. సోమవారం ఒక్క రోజే ఇన్వెస్టర్ల సంపద రూ.14 లక్షల కోట్లు తుడిచిపెట్టుకుపోయింది. మార్కెట్లు ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే సెన్సెక్స్ ఏకంగా 3,000 పాయింట్లకు పైగా పడిపోయింది. అయితే ఆఖరి సమయంలో కోలుకుని 2,227 (2.95 శాతం) నష్టంతో 73,137 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ కూడా అత్యధికంగా 743 పాయింట్లు (3.24 శాతం) నష్టపోయి 22,162 పాయింట్ల వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లోని 30 స్టాక్‌లలో 29 స్టాక్‌లు క్షీణించాయి. టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎల్ అండ్ టి షేర్లు 7 శాతం వరకు పడిపోయాయి. రంగాల వారీగా సూచీలలో నిఫ్టీ మెటల్ అత్యధికంగా 6.75 శాతం పడిపోయింది. రియాల్టీ 5.69 శాతం క్షీణించింది. ఆటో, ఫార్మా, ప్రభుత్వ రంగ బ్యాంకులు, చమురు, గ్యాస్, ఐటి రంగాలు 4 శాతం క్షీణించాయి. ఏప్రిల్ 2 నుండి ముడి చమురు ధర 12.11 శాతం తగ్గింది. సోమవారం బ్రెంట్ ముడి చమురు 4 శాతం తగ్గి 64 డాలర్ల కంటే దిగువకు పడిపోయింది. ఇది గత 4 సంవత్సరాలలో అత్యల్ప స్థాయి కావడం గమనార్హం. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ) మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1,850 పాయింట్లు (4.60 తగ్గి 38,630 స్థాయికి చేరుకుంది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2,860 పాయింట్లు (6.20 శాతం) తగ్గి 42,999.82 వద్ద ట్రేడయింది. స్టాక్ మార్కెట్లో అమ్మకాల కారణంగా పెట్టుబడిదారుల సంపద సుమారు రూ.14 లక్షల కోట్లు తగ్గింది. ఏప్రిల్ 4 శుక్రవారం బిఎస్ఇలో లిస్ట్ అయిన కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.403.34 లక్షల కోట్లుగా ఉంది. సోమవారం మార్కెట్ ముగిసిన తర్వాత ఇది దాదాపు రూ.389.25 లక్షల కోట్లకు తగ్గింది.

### వాల్‌స్ట్రీట్ 3 శాతం డౌన్

అమెరికా టారిఫ్‌లు యుఎస్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. డో జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 1,213 పాయింట్లు (3.17 శాతం) పడిపోయి 37,101 పాయింట్ల వద్ద ముగిసింది. ఎస్ అండ్ పి 500 దాదాపు 181.37 పాయింట్లు అంటే 3.57 శాతం నష్టపోయి 4,892 పాయింట్లకు తగ్గింది. అదే సమయంలో నాస్‌డాక్ 623.23 పాయింట్లు (4 శాతం) నష్టపోయి 14,964 పాయింట్ల వద్ద స్థిరపడింది. హాంకాంగ్‌కు చెందిన హాంగ్ సెంగ్ 13 శాతం, చైనా ఇండెక్స్ 7 శాతం పడిపోయాయి. ఆసియా మార్కెట్లలో జపాన్ నిక్కీ 7.83 శాతం, కొరియా కోస్పి ఇండెక్స్ 5.57 శాతం, చైనా షాంఘై కాంపోజిట్ ఇండెక్స్ 7.34 శాతం, హాంకాంగ్‌కు చెందిన హాంగ్ సెంగ్ 13.22 శాతం, ఏప్రిల్ 3న అమెరికా డౌ జోన్స్ 3.98 శాతం తగ్గింది.

### వారెన్ బఫెట్ రూటే వేరు.. పెరిగిన సంపద

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్లు నష్టాలను చవిచూస్తుండగా పెట్టుబడి మాంత్రికుడు వారెన్ బఫెట్ సంపద మాత్రం పెరిగింది. ఆయన ఈ సంవత్సరం ఇప్పటివరకు దాదాపు రూ.1,100 బిలియన్లు (12.7 బిలియన్ డాలర్లు) సంపాదించారు. అంటే ముగ్గురు భారతీయ పారిశ్రామికవేత్తలు కలిసి కోల్పోయిన దానికంటే వాఫెట్ ఒక్కడే ఎక్కువ సంపాదించారు.

## సోలార్ పవర్, రీజినల్ రింగ్ రోడ్, మూసి పునర్జీవం, విద్య మా ప్రాధాన్యం

- సింగపూర్ ప్రతినిధి బృందంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- తెలంగాణతో ఆర్థిక సంబంధాల బలోపేతంపై ఆసక్తి: కాన్సుల్ జనరల్ ఎడ్గర్ పాంగ్



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** గ్రీన్ పవర్ , రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, విద్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య రంగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సింగపూర్ కాన్సుల్ జనరల్ ప్రతినిధి బృందంతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సింగపూర్ కాన్సల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ మాట్లాడుతూ తెలంగాణతో ఆర్థిక సంబంధాలు బలోపేతం చేసుకునేందుకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని, డిప్యూటీ సీఎం సహకారం, సందేశం కావాలంటూ పాంగ్ కోరారు.

గ్రీన్ ఎనర్జీ, రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవనం, విద్య తమ ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలని ఈ రంగాల్లో సింగపూర్ సంస్థలతో కలిసి పని చేసే అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త గ్రీన్ పవర్ పాలసీలో భాగంగా సోలార్, హైడ్రో, పంపుడ్ స్టోరేజీ విభాగాలపై దృష్టి పెట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్టు సింగపూర్ ప్రతినిధి బృందానికి వివరించారు. మొదటి దశలో 6,00 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు విడుదల చేశామని, ప్రతి పాఠశాలను 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నాము ఇది రాష్ట్ర ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్టు అని వివరించారు.

తెలంగాణ రాష్ట్రం ఒక నగర రాజ్యం, అత్యధికంగా పట్టణాలు ఉన్నాయని పట్టణ అభివృద్ధి పైన రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టినట్టు తెలిపారు. సమావేశంలో సింగపూర్ పొలిటికల్ కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్, సింగపూర్ హై కమిషన్ ప్రధమ ఆర్థిక సెక్రటరీ, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై వెంటనే కేసులు ఉపసంహరించండి

- పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం.



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో Hcu టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి చర్చల తదుపరి డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల ఉపసంహరణ క్రమంలో ఎటువంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయవలసిందిగా న్యాయ శాఖ అధికారులను ఆదేశించారు.

## ఆలేరు పట్టణంలో బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆలేరు/వార్తా వేధిక సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో రైల్వే అండర్ పాస్ వద్ద బీటీ రోడ్డు పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. నిర్మాణం జరుగుతున్న బీటీ రోడ్డు వద్ద కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఆలేరు నుండి కొలనుపాక రోడ్డు వద్ద గత ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిలిచిపోయిన అండర్ పాస్ బ్రిడ్జి పనులను ప్రారంభించి ఈ ప్రజాప్రభత్వం లో పూర్తి చేశామన్నారు. దానితో పాటు బీటీ రోడ్డు పనులను కూడా ప్రారంభించారని తెలిపారు.






## టి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీకేడ్ల ఏర్పాటు

### ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్ తడక రమేష్

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 7(వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని మార్కండేయనగర్, ప్రకాష్ నగర్ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా ప్రమాద స్థలిలో టిఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయంతో బారికేడ్లను ఏర్పాటు చేశారు.

సోమవారం టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ తడక రమేష్ వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కండేయ నగర్ ప్రకాష్ నగర్ కాలనీలో రోడ్డుకిరువైపులా రహదారిపై ప్రమాదాలను అరికట్టేందుకు భద్రత చర్యలు చేపట్టామని తెలిపారు . టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీకేడ్ల ను ఏర్పాటు చేయడం జరిగిందని, వాహనదారులు, ప్రయాణికులు నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు ,కో ఆప్షన్ నెంబర్ జల్ది నరసింహ, కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు ,మాజీ అధ్యక్షురాలు మెరుగు శశికళ, కార్మిక సంఘం డైరెక్టర్లు గుండు రాజేశ్వరి ,గుర్రం హేమలత, నాయకులు కూరపాటి బాబు, వ లందాస్ ప్రవీణ్, భోగ నరసింహ , కూరపాటి వెంకటేష్,జోగు శ్రీనివాస్, పెండం పాండు,గుండు నవీన్, రుద్ర చంద్రప్రకాష్, మైల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతా రామచంద్ర స్వామి పట్టాభిషేకం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 7 (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో సీత రామ చంద్ర స్వామి పట్టాభిషేక కార్యక్రమాం సోమవారం ఘనంగా నిర్వహించారు.



వేద బ్రాహ్మణ మంత్రోత్సరణాలతో స్వామివారి పట్టాభిషేక కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తాంజనేయ స్వామి వారికి మంగళపల్లి రాజా రమేష్ దంపతులు 500 గ్రాముల వెండి గాయత్రిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు తడక వెంకటేశ్వర్లు, ఆలయ చైర్మన్ కడవేరు వెంకటేశం ,పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం, సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసు దేవ్ , మాజీ కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు భోగ విజయ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి సీత కృష్ణ, కార్యదర్శి దోర్నాల శ్రీనాథ్, సహాయ కార్యదర్శి ముసునూరు యాదగిరి, కోశాధికారి దోర్నాల కరుణాకర్, ధర్మకర్తలు ముదిగొండ యాదగిరి మిరియాల వెంకటేష్ ,రవ్వ లక్ష్మణ్ ,కే మ విష్ణుమూర్తి , వేముల ఆనంద్, గుండు బాల నరసింహ, వలం దాస్ శోభ, సకినాల జయమ్మ , తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## బౌద్ధనగర్‌లో ఘనంగా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ జన్మదిన వేడుకలు

**సికింద్రాబాద్, ఏప్రిల్ 7(వార్త వేదిక సూర్య):** బౌద్ధనగర్ డివిజన్ స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక వార్డ్ ఆఫీస్ లోని సోమవారం ఘనంగా బడుగు బలహీన వర్గాలు ఆశాజ్యోతి జన హృదయనేత మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... మరి ఇంకా ఎన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, బెజ్జంకి రాజేష్, పాకసాయి, ముజఫర్, బకిర్, జానకిరామ్, సుజాత, మానస, గీతా, మంజు, రేణుక, తదితరులున్నారు

## ఆదర్శ కాలనీలో సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఒడిబియ్యం సమర్పణ

**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 7(వార్త వేదిక సూర్య):** సీత రాముల కళ్యాణం మహోత్సవంలో భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ఆదర్శ కాలనీలో సీతారాముల వారికి భక్తులు వాడిబియ్యం సమర్పించారు. సోమవారం శ్రీ అభయాంజనేయ దేవాలయంలో సీత రాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారుదాని తర్వాత అన్న ప్రసాదాం కార్యక్రమం ఘనంగా జరిగింది కమిటీ సభ్యులు మాట్లాడుతూ: "ఈ పవిత్రమైన సందర్భంలో భాగంగా సీత రాముల కళ్యాణం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం చాలా ఆనందదాయకం. భక్తుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతం అయ్యింది. శ్రీ సీతారాముల ఆశీర్వాదాలు అందుకోవడం ద్వారా



మనసులో శాంతి, ఆనందం నింపుకోగలుగుతాము. వాడిబియ్యం సమర్పణతో భక్తులు తమ భక్తిని, ఆప్యాయతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. దేవాలయ కమిటీ తరపున ఈ విధంగా అన్ని కార్యక్రమాలను సాఫీగా నిర్వహించేందుకు మేము ఎప్పటికప్పుడు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ అభయాంజనేయ దేవాలయ కమిటీ ప్రతినిధులు, స్థానికులు, మహిళా లు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఎల్ బి నగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 7 (వార్త వేదిక సూర్య):** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని మంత్రివర్యులు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనలో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు



ప్రజలకు అందిస్తున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు,యువత అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రజక వృత్తి దారుల సంఘం పట్టణ కమిటీ ఎన్నిక

**మోత్కూరు, ఏప్రిల్ 07 (వార్త వేదిక సూర్య):** రజక వృత్తి దారుల సంఘం మోత్కూరు పట్టణ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నూతన కమిటీ అధ్యక్షులు కూసంపల్లి యాకయ్య సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షు





లుగా కూసంపల్లి యాకయ్య, ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి యాకయ్య, సహాయ కార్యదర్శిగా కూసంపల్లి సోమ నర్సయ్య, కోశాధికారిగా కూసంపల్లి కృష్ణ కన్వీనర్ బొడ్డుపల్లి సతీష్, కూసంపల్లి ఉప్పలయ్య, సలహా దారులు బొడ్డుపల్లి మైసయ్య ,బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి రాములమ్మ, కూసంపల్లి లక్ష్మి తో పాటు, మరో నలుగురిని ఎన్నికైనట్లు నూతన కమిటీ అధ్యక్షులు యాకయ్య తెలిపారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా..

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి**




**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 7(వార్తా వేదిక సూర్య):** 2025– 26 సంవత్సరానికి నల్గొండ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి మరియు జనరల్ సెక్రెటరీగా మంద నగేష్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి మాట్లాడుతూ.. 2025–26 సంవత్సరంలో న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. అదేవిధంగా జూనియర్ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలియజేసారు. దానితోపాటు న్యాయవాదుల హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంను ఐదు లక్షల వరకు పెంచే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ మంద నాగేష్ మాట్లాడుతూ.. సమాజానికి సేవ చేసే న్యాయవాదులపై దాడులను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అందుకుగాను న్యాయవాదుల రక్షణ చట్టానికి మనం పోరాడాలని తెలియజేశారు.

# అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం...

**నల్లగొండ, ఏప్రిల్ 7(వార్త వేదిక సూర్య):** స్థానిక నల్గొండ పట్టణంలో హైదరాబాదు రోడ్డులో గల వివేకానంద విగ్రహం దగ్గర అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ డి.ఎస్.పి కె శివరాం రెడ్డి , సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ వరాకాంతం రాజేష్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు ఇంచార్జ్ ఇటికాల శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి మాట్లాడుతూ ఎండా కాలంలో వేసవి దాహాన్ని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసిన అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులను అభినందించారు. అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు చైర్మన్ సురకారపు



యాదగిరి గౌడ్ మాట్లాడుతూ రోజు మంచినీళ్ళతో అందరి దాహాన్ని తీరుస్తూ, వారానికి ఒకసారి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించిన కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు దోనాల లింగారెడ్డి, పాలకూరి నర్సింహా గౌడ్, కంచర్ల రఘురాం రెడ్డి, చర్లపల్లి అశోక్, మందడి రాంరెడ్డి, కట్టెబోయిన సంజీవ యాదవ్, అయిత రాజు ప్రసాద్, ఇటికాల సైదులు, యలిజాల శంకర్, చౌగోని శ్రవణ్ గౌడ్, మణిదీప్ గౌడ్, బొమ్మపాల వెంకన్న, బజరంగ్దళ్ నరసింహ, బల్లెం యాదగిరి, భీమనపల్లి శ్రీకాంత్, ఆది మల్ల దేవేందర్, తుమ్మలపల్లి మహేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను ఆశ్రయించి ధాన్యం అమ్మి మోసపోవద్దు

**- ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు: ఏప్రిల్ 07 (వార్త వేదిక సూర్య):** రైతులు దళారును ఆశ్రయించి ధాన్యం అమ్మి మోస పోవద్దని తుంగతుర్తి శాసన







సభ్యులు మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో ఐ.కె.పి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిర్వహించే కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకుంటే ప్రభుత్వ సరైన మద్దతు ధర కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఉపేందర్, ఎం.పి.డి.వో. బాలాజీ, ఏ.పి.ఎం వెంకటేశ్వర్లు, పి.ఎ.సి.ఎస్. చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మి నరసింహ రెడ్డి, , పేలపూడి సత్యనారాయణ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిరుమర్తి యాదయ్య , రాములు, ఎడ్ల భగవంత్, మల్లేశం, ఏ . ఓ. ,ఏ ఈ ఓ తదితరులు పాల్గొన్నారు.

**దాచారంలో...** మోత్కూరు మండలం దాచారం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏ.ఓ. వి.కీర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం వెంకటేశ్వర్లు, సి.సి.లు పాల్గొన్నారు.

**ముషిపట్లలో..** మోత్కూరు మండలంముషిపట్ల గ్రామంలో ఐ.కె.పి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏ.పీ.ఎం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వి. ఓ ఏ.ఈ.ఓ లు పాల్గొన్నారు.

# ఉత్తమ సామాజిక సేవ అవార్డుకు ఎంపికైన అభినవ యూత్ అసోసియేషన్

**రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా అవార్డు అందుకున్న జోగు రవీందర్**

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 7(వార్తా వేదిక సూర్య):** హైదరాబాద్ గచ్చిబౌలిలో లే మెడిరియన్‌లో ఫెడరల్ రీసెర్చ్ అండ్ రికాగ్నిషన్ కౌన్సిల్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ ఎక్సెన్స్ అవార్డు -2025 కార్యక్రమంలో భూదాన్ పోచంపల్లికి చెందిన అభినవ యూత్ అసోసియేషన్ ఉత్తమ సామాజిక సేవ అవార్డుకు ఎంపికయింది.

రాష్ట్ర మాజీ మంత్రి , ఎమ్మెల్యే, హరీష్ రావు చేతుల మీదుగా అభినవ యూత్ అధ్యక్షుడు జోగు రవీందర్ సోమవారం అవార్డును అందుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



గత(2018) ఏడు సంవత్సరాల క్రితం యూత్ ను ఏర్పాటు చేసి నిరుపేద కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడంతో సేవా కార్యక్రమం ప్రారంభ మైనదని తెలిపారు. పేద ప్రజలకు మరింత సహాయం చేయాలని ఆలోచనతో మీలాప్ యాప్ సహాయంతో విరాళాలు సేకరించి ఆపదలో ఉన్న నిరుపేద 25 కుటుంబాలకు ఆర్థిక అందించామని తెలిపారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు, విద్యార్థులకు సంఘం తరపున సహాయం చేశామని వెల్లడించారు. అందరి సహకారంతో భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు ముమ్మరంగా చేపడతామని తెలిపారు . సామాజిక సాంస్కృతిక కార్యక్రమంలో భాగస్వాములు అయినందుకు ఈ అవార్డు యూత్‌కి మరింత బాధ్యత పెంచిందని , ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామని అన్నారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**మోత్కూరు: ఏప్రిల్ 07 ( వార్త వేదిక సూర్య):** వివిధ కారణాలతో ఆసుపత్రులలో పేద ప్రజలు చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తులు చేరుకున్న మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన జటంగి మమత రూ..60,000/ కస్తూరి యాదగిరి రూ.. 31000/ చెక్కులను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్రు గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అప్పన్నహస్తం లా ఆదుకుంటుందని అన్నారు. ఈ చెక్కులు అందుకున్న బాధితులు మాట్లాడుతూ సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తమను ఎంతో ఆదుకుందని ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే మందుల సామేల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి యాదయ్య, మాజీ ఎం.పి.టి.సి లెంకల వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. రామ్మోణాచారి, అంబటి విజయ్ కుమార్, కొప్పుల శ్రీధర్ రెడ్డి, బద్ధం వెంకట్ రెడ్డి, కస్తూరి వీరస్వామి, సోమయ్య, తొంటయాదగిరి, శివరాత్రి వెంకటేష్, కొమ్ము సంతోష్, దొండ శ్రీను, లెంకల భాస్కర్, కస్తూరి సతీష్, సూధగాని రాములు తదితరులు పాల్గొన్నారు.




# బి. ఐ.ఎస్.లపై వినియోగదారులు అవగాహన పెంచుకోవాలి

**- టి.వి.ఎస్.ఎస్ రాష్ట్ర కార్యదర్శి సోమయ్య**

**మోత్కూరు ఏప్రిల్ 07(వార్త వేదిక సూర్య):** నూతన ప్రమాణాలు, నాణ్యత నియంత్రణ చర్యలు పరిశ్రమలకు ఇచ్చే నాణ్యత పరమైన (ఎస్ )సర్టిఫికెట్లు వినియోగదారులకు లభించే ప్రయోజనాలను తెలియజేయడానికి బ్యూరో ఇండియన్ స్టాండర్డ్ ( బి.ఐ.ఎస్.) చేపట్టే అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం మోత్కూరు మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్నతాధికారులను కలిసినట్టు తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కమీషనర్ ,తహశీల్దార్ ఉపేందర్ లతో వివిధ శాఖల అధికారులకు బి.ఐ.ఎస్.బ్రోచర్లు అందజేసినట్లు చెప్పారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ బి ఐ ఎస్ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా మార్చి 15 నుండి ఈనెల 5 వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్నతాధికారులను కలిసి క్వాలిటీ క్యాంపెయిన్ 7.0 పై అవగాహన కల్పించినట్టు సోమయ్య చెప్పారు ఈ కార్యక్రమంలో మానక్ మిత్ర సభ్యులు జినుకల దశరథ ఉన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 7(వార్తా వేదిక సూర్య):** కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామంలో ఐకెపి, పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. అనంతరం కట్టంగూర్ మండలంలోని గంగదేవిగూడెం, చెర్వుఅన్నారం, గార్లబాయిగూడెం, గ్రామంలో ఐకెపి, పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, సి.సి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన




చేసారు. అనంతరం కట్టంగూర్ మండలంలోని కురుమర్తి, సత్యనారాయణపురం, బొల్లెపల్లి గ్రామంలో ఐకెపి, పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, సి. సి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.

## నల్లగొండ కలెక్టరేట్ ముందు హమాలీల ధర్నా

### - జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం అందజేత

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 7(వార్తా వేదిక సూర్య):** ఐ కె పి – పి ఎ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రెండున్నర సం.ల క్రితం పెంచిన 45 రూ.ల హమాలి చార్జిని, పెరుగుతున్న ధరల ప్రకారం 55 రూ.కు పెంచాలని, పిఎసి ఎస్ – ఐ కె పి సిబ్బంది స్థానిక హమాలీలను నిరుత్సాహపరిచి, బీహార్ హమాలీలను తీసుకువచ్చి, వారికి ఆహారం, నివాసం పేరిట సగం వేతనాన్ని వారే దోపిడీ చేస్తూ, ఇష్టరాజ్యాన్ని కొనసాగిస్తున్నారని, దీనిపైన సమగ్ర విచారణ జరిపి, స్థానిక హమాలీలను ప్రోత్సహించే వైపు ప్రభుత్వం కృషి చేయలని" ప్రజా పోరాట సమితి (పి ఆర్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు. టి ఎస్ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నల్లగొండ కలెక్టరేట్ ముందు నిర్వహించిన హమాలీల ధర్నాలో ఆయన



మాట్లాడారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసుకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమం లో హమాలీ జిల్లా నాయకులు ఉయ్యాల లింగస్వామి గౌడ్, మోటే కిష్టయ్య కురుమ, దేశపాక సైదులు, బొబ్బలి మల్లేష్ యాదవ్, రాపోలు రంగయ్య, మైల పిచ్చయ్య, మామిడి చంద్రయ్య, అద్దంకి రామస్వామి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న చిట్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిగుడిపాడు లక్ష్మి నరసింహ

**చిట్యాల,ఏప్రిల్ 7(వార్తా వేదిక సూర్య):** ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్సీగా ఎన్నుకోబడిన నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ప్రమాణస్వీకారానికి హాజరై అనంతరం శంకర్ నాయక్ కు సన్మానం చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో చిట్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాడు లక్ష్మి నరసింహ. వారితోపాటు.....రైతు సంఘం అధ్యక్షుడు అదేల లింగారెడ్డి, మండల నాయకులు కోనేటి యాదగిరి , కొంపెల్లి వెంకట్ రెడ్డి, గుండ్రంపల్లి మాజీ ఎంపిటిసి బండ అంజయ్య , సుంకెనపల్లి గ్రామా శాఖ అధ్యక్షుడు లింగస్వామి , చిట్యాల మండలం యూత్ కాంగ్రెస్ నాయకులు ఉయ్యాల నవీన్ కుమార్ గౌడ్ , జంపాల శ్రీను, లింగయ్య, శ్రీను, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: సిఐటియు

### తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శినాంపల్లి శంకర్

**మునుగోడు ఏప్రిల్ 07(వార్త వేదిక సూర్య):** చండూరు మండలంలో ఈనెల 19న నిరవధిక సమ్మె గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల కార్యదర్శి నాంపల్లి శంకర్ అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి,యాదగిరికి సమ్మె వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచాయతీ సిబ్బందికి సమయానికి వేతనాలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 51ను సవరిం చాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్,బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని



అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఆన్లైన్లో నమోదు కానీ కార్మికుల పేర్లను నమోదు చేయాలని, గ్రామపంచాయతీ అవసరాల ప్రాతిపాదికన పంచాయతీ సిబ్బందిని పెంచాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. అనారోగ్యంగా కార్మికుడు చనిపోతే వారి కుటుంబంలో ఉద్యోగం కల్పించాలని, మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు పదివేలు కాకుండా 20000 రూపాయలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ప్రతి గ్రామపంచాయతీ కార్మికునికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి మార్గం చూపాలని ఆయన అన్నారు. ఈనెల 19 దాకా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించని ఎడల ఆ రోజు నుండి ఎప్పుడైనా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిక్షమయ్య, మల్లయ్య, సైదులు, నగేష్, రాములు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి

### - నాంపల్లి చంద్రమౌళి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు

**నాంపల్లి ఏప్రిల్ 07 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాండ్ ఏర్పాటు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సోమవారం గ్రామపంచాయతీ కార్మికులు నాంపల్లి ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో గారికి వినతి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన నాంపల్లి చంద్రమౌళిలి పాల్గొని మాట్లాడుతు ఉదయం లేచిన నుండి రాత్రి పడుకునే వరకు చాకిరిలోని బ్రతుకుతూ చాలీచాలని వేతనాలతో అర్ధ అకలితో కార్మికులు పనిచేస్తున్నారని నెల నెలకు వేతనాలు రాకుండా పెండింగ్లో వేతనాలు ఉండడం వల్ల ఇల్లు గడవని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వ్యాఖరిని వీడాలని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కారం కై అసెంబ్లీలో చర్చించాలని



డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని ప్రతి కార్మికుల కి ప్రమాద బీమా ఈ.ఎస్.ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలని ఇందిరమ్మ ఇండ్లు జిపి




కార్మికులకు వర్తింపచేయాలని అన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.






## బిఆర్ఎస్ పార్టీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ నాయకత్వంలో ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందచేత

**మైలర్‌దేవ్‌పల్లి 07 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన రాజేంద్రనగర్ సర్కిల్‌లోని ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.

ఈ వినతి పత్రంలో కాటేదాన్ స్వప్న టాకీస్ దగ్గర నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి గురించి ప్రస్తావించారు. ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి, అసాంఘిక శక్తులకు నిలయం అయినది తాగుబోతులకు ఆచరణ స్థలం అయ్యింది. కోట్ల రూపాయల జిహెచ్ఎంసి నిధులతో నిర్మించిన ఈ బ్రిడ్జి పాదాచారుల కోసం సద్వినియోగంగా మారకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని ఎమ్మెల్యే, కార్పొరేటర్ లేదా ఉన్నత అధికారుల అవగాహన లేకుండా నిర్మించిన ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ప్రజల జీవితం లో వివిధ సమస్యలను తలెత్తించింది. అదేవిధంగా ఈ ప్రాంతంలో అవినీతి కారణంగా, కొంతమంది ప్రాణాలు కోల్పోయారు, మరికొందరు వైకల్యం పాలయ్యారు. ప్రజలు సూచించిన విధంగా, గమనార్హంగా, పాదాచారులకు ఉపయోగకరంగా ఉండేలా, ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఇతర ప్రాంతాలలో, ముఖ్యంగా మైలార్ దేవ్ పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్, మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ ముందు, మార్కండేయ నగర్, సాయిబాబా నగర్ ప్రాంతాల్లో నిర్మించబడితే, విద్యార్థులు మరియు పాదాచారులకు సహాయపడే విధంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

కార్యక్రమంలో నోముల రాము యాదవ్, రమేష్ ముదిరాజ్, మైసి రెడ్డి, అక్కెం రాఘవేందర్ యాదవ్, ఎల్.రాజు, అరుణ్, శ్రీను, సురేష్ ముదిరాజ్, వెంకటరమణ, భగవాన్ దాస్, బాలరాజ్ యాదవ్, అశోక్ కుమార్, కార్తీక్ ముదిరాజ్, క్రాంతి రాజ్ కుమార్, సునీల్ రాయుడు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపే వరకు పోరాటం కొనసాగిస్తాం: జేపీసీ నాయకులు

### మహేశ్వరం నుండి భారీ ఎత్తున బైక్ ర్యాలీతో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు

### నాయకులు అందరం చిత్తశుద్ధితో కలిసి పనిచేస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్దాం

### మహేశ్వరం జేపీసీ ఛైర్మన్ ఒత్తుల రఘుపతి

**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండల కేంద్రంలోని జెఏసి నాయకులు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదృతం చేద్దాం అని మహేశ్వరం జేఏసీ ఛైర్మన్ వత్తుల రఘుపతి అలాగే జేఏసీ నాయకులు అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం జేఏసీ ఆధ్వర్యంలో ఫ్యూచర్ సిటీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న 33 గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని కొద్దిరోజుల నుండి జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం చేయడం



జరిగింది. అందులో భాగంగా సోమవారం ఉదయం జే ఏ సి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో కలెక్టర్ ఆఫీసుకు వెళ్లి ఫ్యూచర్ సిటీ లో మహేశ్వరం మండలం కలపాలని అన్ని పార్టీల జే ఏ సి నాయకులు వినత పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో కర్నాటి మనోహర్, మల్లేష్ యాదవ్, పాపయ్య గౌడ్, దత్తు నాయక్, వర్కుల



యాదగిరి గౌడ్, జంగయ్య యాదవ్, కర్రోళ్ల చంద్రయ్య, దోమ యాదగిరిరెడ్డి, అనుమగల చంద్రయ్య,సుదర్శన్ యాదవ్, ఆంధ్య నాయక్, జగన్ రెడ్డి, కాకి ఈశ్వర్, యాదీష్, రాజు నాయక్, శ్రీహరి, యదీష్, శివ, చంద్రకాంత్, కృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ జన్మదిన వేడుకలు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 07(వార్త వేదిక సూర్య):** కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ఆధ్వర్యంలో మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు నామలగుండు లోని శ్రీ అభయాంజనేయ ఆలయంలో పద్మారావు గౌడ్ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆ తరువాత బ్రాహ్మణ బస్తీలోని ఎస్ ఎల్ ఓల్డేజ్ హోంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేశారు.

అనంతరం వారికి దుస్తులతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి మొక్కను నాటారు ఈ సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల మాట్లాడుతూ నాకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గారు నిండు నూరేళ్ళు ప్రజా సేవలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల మనసును గెలిచి 4 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో ముందుకు నడిపిస్తున్నాడు అని కొనియాడారు ఆ అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులు మా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గారిపై



ఉండాలని నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాయకులు కరాటే రాజు,రాజా సుందర్ శైలెందర్, శరణ్, దుర్గ ప్రసాద్ సాప రాజు,మహేష్,పోతారం శ్రీనివాస్ మహిళ నాయకురాలు మణి మంజరి,లక్ష్మి,కాంతమ్మ,అనిత, లలిత, అరుణ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల ఎంపికపై రైతులకు అవగాహన సదస్సు



**రామన్నపేట, ఏప్రిల్ 07(వార్తా వేదిక సూర్య):** రైతులు వ్యవసాయ పనుల్లో ఎంతో శ్రమపడతారు. దానికి తగ్గట్టుగా అధిక దిగుబడినిచ్చే విత్తనాలను ఎంపిక చేసుకుంటే ఎంతో ఉత్తమమని హై వెజ్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చైర్మన్ రవీందర్ రెడ్డి సూచించారు.

సోమవారం మండలంలోని శోభనాద్రి పురం గ్రామంలోని ముక్కాముల నరసింహ వ్యవసాయ క్షేత్రంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై వెజ్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన అభిరామి హైబ్రిడ్ వరి విత్తనములను ముక్కాముల నరసింహ తన ఐదు ఎకరాల పొలంలో ఒక్క కర్ర చొప్పున నాటు వేయడంతో ఆ ఒక్క కర్ర 40 పిలకలు పెట్టి, ఒక్కొక్క పిలకకి 250 నుంచి 300 వరి గింజలు వచ్చాయని ఆయన తెలిపారు. తెగుళ్లను తట్టుకోవడంతోపాటు పురుగుల ఉధృతి కూడా అంతగా ఉండదని ఆయన తెలిపారు. ప్రస్తుతం వరి కోత దశలో ఉందని, రైతులు వరిని ప్రత్యక్షంగా చూడడం కోసం ఈ వ్యవసాయ క్షేత్రంలోని ఈ అవగాహన సదస్సును పెట్టామని ఆయన తెలిపారు. రైతులు కూడా వేపుగా కాసిన వరి గింజలను చూసి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. రామన్నపేట పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఫెర్టిలైజర్‌లో విత్తనాలు అందుబాటులో ఉంచామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

రైతు నరసింహను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, సతీష్ రెడ్డి, డీలర్ గంగుల వెంక రెడ్డి, రైతులు కే.నాగిరెడ్డి, కే.మల్లారెడ్డి, ముక్కాముల నరసింహ, ముక్కాముల మల్లయ్య, ఎండి చాంద్, బ్రహ్మచారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ యాత్రను విజయవంతం చేద్దాం

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..

**- బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్**



**భువనగిరి,ఏప్రిల్ 07(వార్తా వేదిక సూర్య):** మన తలరాతలు మార్చిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి ఎనిమిది గంటల వరకు వివిధ రకాల వర్గాల వారిచే రోజువారి అంబేద్కర్ ఐడియాలజీ మహనీయుల చరిత్రలను తెలుసుకోవడం కోసం రావాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఈనెల 05 నుండి 14వ తేది అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనాలని అదేవిధంగా దేశంలో వస్తున్న మార్పులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ పరం చేస్తున్నటువంటి వాటికి మరియు జనాభా దామాషా ప్రకారం దళితులకు రిజర్వేషన్ల శాతం పెంచాలని వివిధ మన ప్రాంతంలో స్థానికంగా ఉన్న సమస్యలపై ప్రభుత్వానికి కనువిప్పు కలిగించడం కోసం 14వ తేదీ హైదరాబాద్ చౌరస్తా నుండి భువనగిరి పురవీధుల మీదుగా అంబేద్కర్ చౌరస్తా వద్దకు నిర్వహించుకునే భీమ్ యాత్రను రాజ్యాంగ పరిరక్షకులుగా ప్రతి ఒక్కరు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు జయంతి వరకు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. సోమవారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 9 వ వార్డు సింగన్నగూడెం,11 వ వార్డులోని బొమ్మాయిపల్లి దళిత కాలనీలలో గోడ పత్రికను అవిష్కరించి అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నాయకులు బర్రె సుదర్శన్, దొనకొండ రాములు, సిరిపంగ శివలింగం, ఇటికల దేవేందర్ మాదిగ, బొంతల నర్సింగ్ రావు,నిలిగొండ సంపత్,నిలిగొండ శివ,దొనకొండ నర్సిహ్మ, దాసరి మధు, దాసరి నరసింహ, దాసరి లక్ష్మయ్య, దాసరి స్వామి, చిలువేరు రమేష్,కుర్రం పోచలు,దాసరి జైపాల్,బర్రె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మండలంలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలి

**ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సర్వే నెంబరు 259 లోని ప్రభుత్వ భూమిని పేదలకు పొంచాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్**




**భువనగిరి,ఏప్రిల్ 07(వార్తా వేదిక సూర్య):** భువనగిరి మండల వ్యాప్తంగా ఉన్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి, ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సర్వేనెంబర్ 259 లోని 331 ఎకరాల 22 గుంటల ప్రభుత్వ భూమిని ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు, భూమిలేని పేదలందరికీ సాగు భూమిని పంపిణీ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సోమవారం ముత్తిరెడ్డిగూడెం సిపిఎం గ్రామ శాఖ సమావేశం శాఖ సభ్యురాలు కొండ హైమావతి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పేదలు దళితులు, గిరిజనులు, వెనకబడ్డ తరగతులకు చెందిన ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు పోవాలంటే భూమి కీలకమని అన్నారు. భూమి ఉన్న ప్రతి కుటుంబం చాలా గౌరవంగా జీవిస్తున్నారని, ఆపద కాలంలో కూడా అన్ని విధాలా ఉపయోగ పడుతుంది అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిన నేటికీ సెంటు భూమిలేని పేదలు, దళితులు, గిరిజనులు రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా లక్షలాదిమంది ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు. గత కొంతకాలంగా ఫామ్ హౌజ్ ల పేరుతో, వ్యవసాయ క్షేత్రాల పేరుతో, తోటల పేరుతో, పరిశ్రమల పేరుతో వందలాది ఎకరాల భూమిని కొంతమంది దక్కించుకుంటున్నారని అన్నారు. ఆనాడు సీలింగ్ చట్టం తెచ్చి ఒక్కొక్కరికి తాను తన కుటుంబం దున్నుకొని జీవించడానికి సరిపడ భూమి ఉండాలని చెప్తే ఈనాడు ఈ పాలకులు కొత్త కొత్త జీవోలతో మళ్లీ నయా భూస్వాములను సృష్టిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సెంటు భూమిలేని పేదలు పెద్ద ఎత్తున ఉన్నారని వారందరికీ 259 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భూమిలేని పేదలకు ఎర్రజెండాలు పాతి పంపిణీ చేస్తామని నర్సింహ హెచ్చరించారు.

ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, శాఖా కార్యదర్శి కూకుట్ల కృష్ణ, శాఖ సభ్యులు కొండ లక్ష్మయ్య, కాసారం మల్లయ్య, కూకుట్ల చొక్కాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో కుక్కలు బెడదను నివారించాలి

**వేసవిలో నీటి తొట్లు ఏర్పాటు చేయాలి : జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ**



**భువనగిరి/వార్తా వేధిక సూర్య:** గ్రామాలలో కుక్కల బెడదను తొలగించి, కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలని, వేసవిలో నీటి ఎద్దడి దృశ్య నీటితోట్ల ఏర్పాటు చేయాలని జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జీఎంపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గొర్ల కాపరుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం భువనగిరి ఎంపీడీవో కార్యాలయంలో సూపర్డెంట్ శ్రీధర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దయ్యాల నరసింహ మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపుకుందారులకు గ్రామంలో ఉన్న అన్ని రకాల ప్రభుత్వ భూములలో గొర్ల షెడ్లను ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని, సీజన్లో వచ్చే రోగాలకు ఉచితంగా మందులు పంపిణీ చేయాలని కోరారు.

గొర్రెల మేకలకు ప్రభుత్వం ఉచిత ఇన్సూరెన్స్ చేయాలని, జీవో నెంబర్ 559, 1016 ప్రకారం ప్రభుత్వ చెరువు శిఖము భూములలో తుమ్మచెట్లను ఉచితంగా మేపుకోవడానికి జీవో ఉందని, జీవోను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. అమ్మ తల్లి టీకాలను వెంటనే వేయించాలని, వీధి కుక్కలు, దొంగతనాల నుంచి గొర్ల కాపర్లను కాపాడాలని, గొర్రెల మంద వద్ద పోలీస్ పెట్రోలింగ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని, పెంపకం దారులకు ప్రభుత్వ బీమా 10 లక్షలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మండల కార్యదర్శి పాక జహంగీర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దేపురం బాల్ నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు మల్లెబోయిన రాజలింగం, చందుపట్ల సొసైటీ అధ్యక్షులు చిన్నం బాలేశ్వర్, తోటకూర అశోక్, మండల కమిటీ సభ్యులు మేడబోయిన యాదగిరి, మల్లె బోయిన కృష్ణ, మేకల శ్రీశైలం, గోర్ల కాపరుల సంఘం సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# తోటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 07,(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన రేపాక మనోహర్ భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబం తీవ్ర దుస్థితిలో పడింది. వారికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.

వారి ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో, ఈ రోజు 2013–14 సరస్వతి విద్యాలయం (తెలుగు మీడియం) బ్యాచ్ స్నేహితులు మనోహర్ కుటుంబానికి అండగా నిలిచి రూ.13,000/– ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు రాచమల్ల ప్రసాద్, తొండల అనిల్ కుమార్, గడ్డం సతీష్, భోనగిరి సతీష్, ఎలిమినేటి మచ్చగిరి, లోడి వినోద్ తదితరులు పాల్గొన్నారు.






# కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల సంచుల పంపిణీ

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 07:(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే సంతలో కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆరెఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో నిత్యవసర సరుకులు తీసుకపోవుటకు వాడుకునే సంచులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బీఆరెస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, ఆత్మకూరు బీఆరెస్వి పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్, కదిరె నవీన్, కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, పంజాల రాజు, కట్టెకోల నర్సింహ, బండ కృష్ణ యాదవ్, కూరెళ్ళ వినయ్, మాద మచ్చగిరి గౌడ్, మాద నరేష్ గౌడ్,మహ్మద్ యూనుస్,ఎలిమినేటి మచ్చగిరి, కొమరాజుల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంతి షెడ్ ప్రారంభం

**-మాజీ జెడ్పీటిసి కోట పుష్పలత మల్లారెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 7 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని కనుముకుల గ్రామంలో స్మశాన వాటికలో స్వర్గీయ కోట వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం 1.30 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించిన విశ్రాంతి షెడ్‌ను మాజీ జెడ్పీటిసి కోట పుష్పలత మల్లారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కోట మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కోట అంజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పాక నరసింహ యాదవ్, సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, నాయకులు కోట సత్తిరెడ్డి, సామల నర్సిరెడ్డి, ఎలమ యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో కసుబ శ్రీకాంత్ మృతి

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 7(వార్త వేదిక సూర్య):** సివిల్ సప్లైలో అధికారిక పని చేస్తున్న కసుబ శ్రీకాంత్ (53) గుండె పోటుతో సోమవారం మృతి చెందాడు. భూదాన్ పోచంపల్లి మండలంలో గోస్కొండ ముక్తాపూర్ గ్రామాల్లో గతంలో వీఆర్వోగా పనిచేశారు . మృతుడికి భార్య, ఒక కుమారుడు ఒక కుమార్తె కలరు. శ్రీకాంత్ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు , శ్యామ్ సుందర్ రావు , రెవెన్యూ , సివిల్ సప్లై అధికారులు, మిత్రులు, బంధువులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు .



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 07/04/2025, సోమవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 19,44,856/-**

**శ్రీ స్వామి వారికి 1240 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 63,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 96,450/- |
| కైంకర్యములు | - | Nill/- |
| సుప్రభాతం. | - | 7,500/- |
| బ్రేక్ దర్శనం. | - | 62,100/- |
| వ్రతాలు | - | 1,10,400/- |
| వాహన పూజలు | - | 7,300/- |
| VIP దర్శనం | - | 1,65,000/- |
| ప్రచారశాఖ | - | 9,900/- |
| పాతగుట్ట | - | 20,660/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,25,000/- |
| యాదఋషి నిలయం | - | 55,360/- |
| సువర్ణ పుష్పార్చన | - | 43,516/- |
| శివాలయం | - | 4,600/- |
| శాశ్వత పూజలు. | - | 62,500/- |
| పుష్కరిణి | - | 500/- |
| ప్రసాదవిక్రయం | - | 6,79,690/- |
| లాకర్స్ | - | 140/- |
| అన్నదానం | - | 31,680/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 2,50,000/- |
| ఇతరములు | - | 49,560/- |








## పల్లెర్ల భాస్కర్‌ను ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు

**మోత్కూరు,ఏప్రిల్07(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం సధార్శ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెర్ల భాస్కర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ఆయన ఇచ్చిన ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు భాస్కర్ ను పరామర్శించి సామేల్ పంపించిన 5000 రూపాయలను ఆర్థిక సాయం భాస్కర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మి నరసింహారెడ్డి పేలపూడి సత్యనారాయణ చౌదరి, పి.ఎ.సి.ఎస్. చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ , పాటిమట్ల గ్రామ శాఖ అధ్యక్షులు చిరుమర్తి యాదయ్య, మోత్కూరు బోల్లెపల్లి వెంకటయ్య, లంకల వేణు, బండారు వెంకటరెడ్డి, పల్లెపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అరెగూడెంలో భా.జ.పా.జెండా ఆవిష్కరణ

**మోత్కూరు, ఏప్రిల్ 07 (వార్త వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరగుడి గ్రామంలో బా.జ.పా.పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్ జెండా ఆవిష్కరణ



చేశారు. ఈ సందర్భంగా భా.జ.పా జిల్లా కమిటీ సభ్యులు కొనతం నాగార్జున రెడ్డి , పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జితేందర్ రెడ్డి, దొంతి నరసింహారెడ్డి, ఎడ్ల రాము, ముత్తినేని తిరుమలేష్, నల్ల మాసిరెడ్డి, టంగుటూరి వెంకన్న, అన్నె పు సత్యనారాయణ, మరాటి విజయలక్ష్మి, సోమేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలు

**మోత్కూరు ఏప్రిల్ 07(వార్తవేదిక సూర్య):** మోత్కూరు పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యూయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సదానందం మాట్లాడుతూ చైతన్య పాఠశాల ఒక వైవిధ్యమైన పాఠశాల అని అంగు



ఆర్భాటాలు లేకుండా విద్యార్థుల బాగు కోసమే వివిధ రకాల ప్రోగ్రామ్స్ నిర్వహిస్తూ అనుక్షణం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియపరుస్తూ ..విద్యార్థులను ప్రతిభ నింపుతూ ముందుకు సాగుతున్నామని అన్నారు.

## రైతులు పండించిన పంటకు బోనస్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**- జిల్లా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 07(వార్త వేదిక):** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరంలో వరి పంటకు ప్రకటించబడిన కనీస మద్దతు ధర, రైతులు పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సాహంగా కింటాకు 500/-



రూపాయలు బోనస్ వాల్ పోస్టర్, బ్రోచర్లను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి ఆధ్వర్యంలో జడ్పీ సీఈఓ శోభరాణి, మార్కెటింగ్ శాఖ అధికారి సబితా, జిల్లా పంచాయతీ అధికారి సునందతో విడుదల చేశారు.





## మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

**- జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 07(వార్త వేదిక):** ఈ నెల 11 మహాత్మ జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మ జ్యోతిబా పులే జయంతి ఉత్సవాలు సందర్భంగా వివిధ సంఘ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ సంఘాల నాయకుల ద్వారా వారి తెలియజేసిన సలహాలు, సూచనలను స్వీకరించారు. ఈ సమావేశానికి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను జిల్లాలో ఏప్రిల్ మాసం ఒక పండుగ వాతావరణంలో నిర్వహించాలని దానికి బిసి కుల సంఘాలే కాకుండా అన్ని కులాల వారు పాల్గొని జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 11న భువనగిరి కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం వద్ద శానిటేషన్, రంగులతో అంగ రంగ వైభవంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

తదుపరి రెవెన్యూ అదనపు కలెక్టర్ సంఘ నాయకులకు వివరిస్తూ ప్రభుత్వం నిరుద్యోగ భృతి కింద యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశ పెట్టినందున తమ తమ పరిధిలో తెలియని వారికి పథకం గురించి తెలియజేసి దరఖాస్తు చేయించి ప్రభుత్వం అందించే రాయితీ పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం గడువు ఏప్రిల్ 14 వ తేదీ వరకు పొడిగించినందున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, బిసి సంక్షేమ అధికారి యాదయ్య, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అభివృద్ధి అధికారి వసంత కుమారి, మున్సిపల్ కమిషనర్ రామ లింగం, కుల సంఘ నాయకులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ

**భువనగిరి(వార్తా వేధిక సూర్య:):** ప్రైవేట్ కళాశాల అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈనెల మొదటి విడత ప్రాక్టికల్ పరీక్షలను గ్రూప్ ఎ 2 వ తేదీ నుండి 5 వ తేదీ వరకు జరగవలసిన ప్రాక్టికల్ పరీక్షలు ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు బహిష్కరించిన విషయం తెలిసిందే అలాగే రెండవ విడత ప్రాక్టికల్ పరీక్షలు గ్రూప్ బి 7 వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు జరగవలసి ఉండగా ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకపోవడం వలన డిగ్రీ రెండు, నాలుగువ, ఆరవ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా కళాశాలలకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ మరియు విద్యార్థుల ఉపకార వేతనాలు చెల్లించక పోవడంతో యాజమాన్యాలు విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు.

యాజమాన్యాలు కళాశాల నిర్వహణ లెక్చరర్ల వేతనాలు చెల్లించడానికి అప్పులు చేశాయని ఇక అప్పు పుట్టే పరిస్థితి కూడా లేదని ఈనెల 2 నుంచి అనగా గ్రూప్ ఏ ప్రాక్టికల్ పరీక్షలు బహిష్కరించినా.. ప్రభుత్వం నుండి స్పందన రాలేదని కావున ఈనెల 11 నా తిరగవలసిన థియరీ పరీక్షల వరకు కూడా అప్పటికి ప్రభుత్వం స్పందించకన్నట్ల యితే ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న థియరీ పరీక్షలు కూడా బహిష్కరిస్తామని హెచ్చరించారు. వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి పరీక్షలు సజావుగా సాగిలా చూడాలని దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.

## సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్

**మోత్కూరు (అడ్డగూడూరు) ఏప్రిల్ 07 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లక్ష్యం పేదవాడి కడుపు నింపడమే కాకుండా సంపన్నులు తినే సన్న బియ్యం పేదవాడికి అందించడమే పనిచేస్తుందని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల షామేల్ అన్నారు.

సోమవారం నాడు అడ్డగూడూరు మండలం జానకిపూరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం లబ్ధిదారుడు బహుజన కుటుంబానికి చెందిన అంబటి ప్రమీల- రాంబాబు ఇంటిని సందర్శించి సన్న బియ్యంతో తయారుచేసిన భోజనాన్ని ఎమ్మెల్యే సామేల్ స్వీకరిం చారు. భోజనం సమయంలో ఇక్కడున్న గ్రామస్తులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో పరిపాలించిన



కేసీఆర్ పేదలకు దొడ్డు బియ్యం అందించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పేదలకు సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చిందని ఇచ్చిన మాట నేడు నిలబెట్టుకుందన్నారు. సన్న బియ్యంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని సామేల్ వర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులు ఉన్న సన్న బియ్యం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి పేదల గుండెల్లో నిలిచారని అన్నారు. సన్న బియ్యం అందిస్తున్న రేవంత్ రెడ్డికి సామేల్ కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు పి.ఎ.సి.ఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, టిపిసిసి నాయకులు ఇటికాల చిరంజీవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మన గోటి జోజి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్. చిత్తలూరి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం సత్యనారాయణ, బాలెంల సైదులు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.5000/- ఆర్థిక సహాయం

**- అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహా గౌడ్**

**చిట్యాల, ఏప్రిల్ 07(వార్త వేదిక):** మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన బుట్టి కృష్ణయ్య అనారోగ్యంతో ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసీ రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ అధ్యక్షులు టేకుల అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు జనగాం సత్యనారాయణ, మాజీ వార్డ్ సభ్యులు అంతటి రాజు, కాటం సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు గోలి శంకరయ్య, రూపని ఎల్లయ్య, ముదుపు యాదిరెడ్డి, దొండ యాదయ్య, వట్టిపల్లి మల్లేష్, దేశ బోయిన మల్లేష్ యాదవ్, మంకాల లింగస్వామి, నోముల రాము, అంశల శ్రవణ్ కుమార్, దేవి రెడ్డి లింగారెడ్డి, కూరాకుల సురేష్, గోలి మహేష్,



చిరుగొని శ్రీశైలం, చెరుకు శ్రీకాంత్, గోలి సురేష్, వడ్డేపల్లి శివ ప్రసాద్, వెన్నపూసల శ్రీశైలం, గుర్రం అంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అరూరి శివ కుమార్, బైకానీ స్వామి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు, మండల సమాఖ్య కార్యాలయంలో స్వీట్లు పంపిణి చేసిన ప్యారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం

**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కార్యక్రమం**

**ఆలేరు నియోజవర్గం(వార్తా వేధిక సూర్య):** ఆత్మకూర్ (యం) మండల కేంద్రం లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పిలుపు లో భాగంగా ప్యారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం గ్రామం లోని మహిళా సమాఖ్య సభ్యులకు, మండల సమాఖ్య కార్యాలయం లో ఆరోగ్య సూత్రాల పై అవగాహణ కల్పించి అనంతరం మిఠాయిలు పంపిణి చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూప్రతి సంవత్సరం ఏప్రిల్ 7వ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటాము. 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపించబడిన సందర్భంగా 1950 నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించాము.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచంలోని ప్రజలందరి ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ.ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క లక్ష్యాలు: ప్రపంచంలోని ప్రజలందరి ఆరోగ్య స్థాయిని పెంచడం, వ్యాధులను నివారించడం, ఆరోగ్య విద్యను ప్రోత్సహించడం. ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ప్రధాన కార్యాలయం స్విట్జర్లాండ్లోని జెనీవాలో ఉంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ అనేక ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడానికి కృషి చేస్తుంది. ముఖ్యంగా పేద దేశాలలో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడానికి





సహాయపడుతుంది. మనం అందరం మన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. కనీసం రోజుకి 30 నిమిషాలు వ్యాయామం, మంచి ఆహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం వంటివి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం మన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడానికి ఒక అవకాశం.మనకు తలనొప్పి, జ్వరం వంటి చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్ని సంప్రదించాలి. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన బాధ్యత. మన చుట్టూ పరిశుభ్రమైన వాతావరణం ఉంచాలి. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదు.మన ఆహారం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా కలుషితమైన ఆహారం తినకూడదు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మనందరం మన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. మన ఆరోగ్యం మన కుటుంబానికి మరియు దేశానికి చాలా ముఖ్యం.ఈ రోజు మనందరం ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క లక్ష్యాలను గుర్తుచేసుకుందాం. అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ఏపియం కొడపర్తి పక్కీరయ్య, నల్ల చంద్ర స్వామి, యాస మానస,కోరే పావని, మోలుగురి శిరీష, మహేశ్వరీ, మంజుల,పి. శ్యామల,యం డీ సోని,టి. రోజా,కే. సంతోష,యం సోని,పి. పారిజాత,డి. లక్ష్మీ, వెంకటమ్మ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



### ఎమ్మెల్సీగా ప్రమాణం స్వీకారం చేసిన నెల్లికంటి సత్యముకు శుభాకాంక్షలు తెలియజేసిన పల్లె పల్లా వెంకటరెడ్డి

**చౌటుప్పల్, ఏప్రిల్ 7 (వార్తావేదిక సూర్య):**
నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన సిపిఐ అభ్యర్థి నెల్లికంటి సత్యము ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మరియు. చౌటుప్పల్ మండల సిపిఐ కార్యదర్శి పల్లా శేఖర్ రెడ్డి, సిపిఐ నాయకులు తో కలిసి సోమవారం హైదరాబాదులో ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం కలిసి శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, కార్మిక కర్షకుల గొంతుక నెల్లికంటి సత్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా వెంకట్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, పగిళ్ల మోహన్ రెడ్డి టంగుటూరి రాములు రండి నరసింహ, కొండూరు వెంకటేష్, పాసు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ ముద్దుబిడ్డకు సన్మానం

**- శైలేష్ విశ్వకర్మ జాతి విద్యార్థులందరికీ ఆదర్శం**

**- జిల్లా స్వర్ణకార సంఘ అధ్యక్షులు కొండపర్తి బాలా చారి**

**భువనగిరి,ఏప్రిల్ 7 (వార్తావేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 1 ఫలితాలలో మెదక్ జిల్లాకు చెందిన విశ్వకర్మ ముద్దుబిడ్డ పూన శైలేష్ రాష్ట్రస్థాయిలో 41 వ ర్యాంకు సాధించాడు. సోమవారం నాడు హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి స్వర్ణకార సంఘ సమావేశానికి శైలేష్ ను ఆహ్వానించి రాష్ట్ర సంఘం సన్మానించింది. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘ అధ్యక్షులు కొండపర్తి బాలా చారి, ప్రధాన కార్యదర్శి కొండూరు సంతోష్




కుమార్, కోశాధికారి తంగెళ్ళపల్లి గిరిధరా చారి లు అతనికి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొండపర్తి బాలా చారి మాట్లాడుతూ శైలేష్ సాధించిన విజయం విశ్వకర్మ జాతి విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని జాతి విద్యార్థి ముద్దుబిడ్డలంతా కాంపిటీటివ్ పరీక్షల్లో విజయం సాధించాలని కోరారు. శైలేష్ మరిన్ని విజయాలను జీవితంలో సాధించాలని ఆకాంక్షించారు.

### శివాజీ విగ్రహ ఆవిష్కరణ

## కరపత్రాల ఆవిష్కరణ

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 07(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో 13-04-2025 ఆదివారం రోజున నెలకొల్ప బడనున్న శ్రీ ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను ఆవిష్కరించడం




జరిగింది.ఈ సందర్భంగా యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్ మాట్లాడుతూ పౌరుషం, ఆత్మాభిమానం, భారతమాత ముద్దుబిడ్డ శివాజీ మహారాజ్ యొక్క విగ్రహాన్ని త్వరలో ఆవిష్కరించుకోవడం చాలా గౌరవంగా మరియు సంతోషంగా ఉంది అని తెలిపారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున శివాజీ అభిమానులు,ప్రజా ప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు,అధికారులు పత్రికా విలేకరులు మండలప్రజలు యువజన సంఘాల సభ్యులు హాజరై విజయవంతం చేయలగలరు అని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిమజ్జిగ నరేష్,గ్రామ పెద్దలు,యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

### ఘనంగా బోయ అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు

**నారాయణపురం ఏప్రిల్ 07( వార్తా వేదిక సూర్య)**
యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన నారాయణపురం మండలం మాదిగ జర్నలిస్టుల ఫోరం సహాయ కార్యదర్శి బోయ అనిల్ కుమార్ గారు జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి వారి ఫ్రెండ్స్ తో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు



వర్ధిల్లాలని ఎల్లప్పుడూ అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నవారు. ఈ కార్యక్రమంలో మేర జాన్ దిల్ క ప్యార్ వై.ఎన్.ఎస్ సందీప్, మనీష్, వైభవ్, ఆనంద్, చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సత్యంకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**ఎమ్మెల్సీ సత్యంను సన్మానించిన సిపిఐ నాయకులు**

**చౌటుప్పల్, ఏప్రిల్ 7 (వార్తావేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి, మునుగోడు మండలానికి చెందిన నెల్లికంటి సత్యం సోమవారం శాసనమండలిలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శాసనమండలిలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బొకే ను అందజేసి శాలువా కప్పి సన్మానించారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్ ను కూడా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకట్ రెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.





**ఎమ్మెల్సీ సత్యంకు సిపిఐ సన్మానం**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి, కార్మిక, కర్షకుల గొంతుక, సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం శాసనమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శాసనమండలిలో నియోజక వర్గం సిపిఐ నాయకులు కలిసి ఎమ్మెల్సీ సత్యం కు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ సత్యం తో పాటు సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకట్ రెడ్డి ని శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నెలకొన్న సమస్యలపై శాసనమండలి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, పగిళ్ల మోహన్ రెడ్డి, టంగుటూరి రాములు, రొండి నరసింహ, కొండూరు వెంకటేష్, పాసు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల చక్రస్నానం, ముగిసిన శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవాలు

**చౌటుప్పల్, ఏప్రిల్ 7 (వార్తావేదిక సూర్య):**
చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 5వ తేదీ నుండి ప్రారంభమైన శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవ కార్యక్రమాలు సోమవారం ఉదయం శ్రీ సీతారామ, లక్ష్మణ, హనుమంతుల స్వాముల ఉత్సవమూర్తుల చక్రస్నానంతో సీతారాముల కల్యాణోత్సవాలు ముగిశాయి.

ఈ కార్యక్రమం వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ మంత్రోచ్చారణల మధ్య దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్ లు భక్తులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ మురళి మాట్లాడుతూ గత 20 రోజులు నుండి పూర్తిస్థాయిలో దేవాలయ కమిటీ సభ్యులు కష్టపడి శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుటకు దాతలు, పట్టణ ప్రముఖుల సహకారంతో నిర్వహించిన సందర్భంలో భక్తుల నుండి విశేష స్పందన అనుకున్న దానికంటే వేలాదిగా భక్తులు శ్రీ సీతారాముల కల్యాణానికి రావడం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి - లక్ష్మీ దంపతులకు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడానికి ధన వస్తు రూపేన సహకరించిన దాతలకు శ్రీ సీతారాముల ఆశీస్సులు



ఉండాలని, త్వరలోనే శ్రీ సీతారాముల ఒడిబియ్యం దేవాలయంలో వండడం జరుగుతుందని చైర్మన్ మురళి తెలిపారు.

# బీసీల రాజ్యాధికారమే లక్ష్యం

**చలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్**

**మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ**

**బీసీ ఉద్యమంలో నవశకం మన ఆలోచన సాధన సమితి**

**చౌటుప్పల్, ఏప్రిల్ 7 (వార్తావేదిక సూర్య):**
మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అధ్యక్షతన ఈనెల 15న, సాయంత్రం 4 గంటలకు, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే ఆవిర్భావ సభ ఉన్నందున యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో నాయకులు రమనగోని శంకర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ ఆధ్వర్యంలో మన ఆలోచన సాధన సమితి ఎం ఏ ఎస్ ఎస్ వాల్ పోస్టర్స్, స్టిక్కర్స్ మరియు కరపత్రాలు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీసీ లు, రాజకీయంగా, ఆర్థికంగా, మరియు అన్ని రంగాలలో వెనుకకు నెట్టివేయడం జరిగిందని , రాష్ట్రంలో సగభాగమైన కుల వృత్తుల మీద ఆధారపడిన బీసీ కులాలు, ఉనికి ప్రశ్నార్థకమైన భవిష్యత వెరసి, మన ఆలోచన రూపంలో తెలంగాణ సమాజం ముందుకు వస్తుంది అని, సగటు మనిషి ప్రయాణం ఒక్క అడుగుతో మొదలవుతుంది అదే ఏప్రిల్ 15 హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో అడుగులో అడుగు వేసి మన



ఆలోచన సాధన సమితి చైతన్యంతో బీసీ ఉద్యమంలో నవశకాన్ని ఆవిష్కరించుకుందాం అనీ తెలంగాణ సమాజం ముందుకు రావాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మన ఆలోచన వ్యవస్థాపక సభ్యులు గోద మల్లికార్జున్ గౌడ్, వడ్డేపల్లి దశరథ సాగర్, దుడుకు గోవర్ధన్ నేత, గట్టు మొగులయ్య, తెలంగాణ యాదవ సంఘం వైస్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాస్ యాదవ్, జెల్ల రమేష్, ఉష్కాగుల నాగరాజు గౌడ్, గోద పెద్ద లింగస్వామి గౌడ్, జిట్టా జనార్దన్ యాదవ్, మునుకుంట్ల శివ గౌడ్, రావుల శంకర్ రజక, రావుల మల్లేష్ రజక మరియు బీసీ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఈనెల 30న క్రైస్తవ పాటల పోటీలు

**నల్లగొండ, ఏప్రిల్ 7 (వార్తావేదిక సూర్య):**
ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రైస్తవ గాయకులను ప్రోత్సహించి దేవుని మహిమ పరిచేందుకు గాను నిర్వహిస్తున్న క్రైస్తవ పాటల పోటీలలో క్రైస్తవ గాయని గాయకులు పాల్గొని నగదు బహుమతులను గెలుచుకోవాలని అంతర్జాతీయ. ఇవాంజలిస్ట్ ఆసియా కోఆర్డినేటర్ దైవజనులు తిరుత్వం లాజరస్, సౌత్ ఆఫ్రికా సాఫ్ఫైర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ,యన్ఆర్ఐ డాక్టర్ అంజన్ కుమార్ లు పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని బృందావనం హోమ్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రిస్టియన్ పాటల పోటీల కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

అనంతరం వారు మాట్లాడుతూ టి డి ఆర్ టుడే న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో ఈనెల 30న నల్లగొండ జిల్లా కేంద్రంలోనీ స్థానిక లయన్ భవన్లో క్రిస్టియన్ పాటల పోటీల ను నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గాయని గాయకులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

క్రైస్తవ గాయకులను ప్రోత్సాహిం చేందుకు టిడిఆర్ టుడే న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రైస్తవ పాటల పోటీలకు ఉమ్మడి నల్గొండ జిల్లా క్రైస్తవ సహోదరి సహోదరులు తమ పేరు రిజిస్ట్రేషన్ చేసుకుని మీరు పాడబోయే పాట పేరు. మీ పేరు మీ పూర్తి వివరాలను 8125946473 గల వాట్సాప్ నెంబర్ కు పంపించాలని తెలిపారు.ఈ క్రైస్తవ పాటల పోటీలలో గెలుపొందిన విజేతలకు





నగదు బహుమతులు అందించి సత్కరించడం జరుగుతుందని ప్రథమ బహుమతి 8000 /.రూపాయలు. ద్వితీయ బహుమతి 5000/.తృతీయ బహుమతి 3000/. కన్సోలేషన్ బహుమతుల కింద ఇద్దరికీ 2000/. రూపాయల చొప్పున అందజేయ బడునని తెలియజేశారు. ఆసక్తి గల క్రైస్తవ గాయకులు ఈ పోటీలలో పాల్గొని నగదు బహుమతులను గెలుచుకోవాలని వారు సూచించారు.

పాటలు పాడిన వారిని న్యాయ నిర్ణేతలు విజేతలు గా ప్రకటిస్తారని వారి నిర్ణయానికి గాయకులందరూ కట్టుబడి ఉండాలని ప్రతిఒక్కరికి ఈ నియమ నిబంధనలు వర్తిస్తాయన్నారు. ఈ పాటల పోటీల్లో పాల్గొనాలనుకునేవారు.

ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించి మీ వివరాలను తెలుప గలరని ఈ పాటలో పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఒక బహుమతిని అందించడం జరుగుతుందని వెల్లడించారు. మీరు పాడిన పాట లింకును మీ వాట్సాప్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పాస్టర్ బందీల డానియల్, బ్రదర్ శేపూర్ అనిల్, తెలుగమల్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి

**- జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 07(వార్త వేదిక):** వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలను స్వీకరించారు.

సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 38, మున్సిపాలిటీ 7, జిల్లా పంచాయతీ శాఖ 7, వైద్య శాఖ 2, సర్వే ల్యాండ్స్, విద్య , వ్యవసాయ, హౌసింగ్, లీడ్ బ్యాంకు, శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని అన్నారు. అనంతరం మన జిల్లాకు సంబంధించి స్టేట్ ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి డిస్పోజ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## మెడికల్ యాక్షన్ మిస్టరీగా
# 'వచ్చిన వాడు గౌతమ్'



డిఫరెంట్ సబ్జెక్ట్స్ తో ప్రేక్షకులని అలరిస్తున్న యంగ్ ట్యాలెంటెడ్ హీరో అశ్విన్ బాబు నుండి వస్తున్న మరో ఎక్సయిటింగ్ మూవీ 'వచ్చినవాడు గౌతమ్'. మెడికల్ యాక్షన్ మిస్టరీ గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మామిడాల ఎం.ఆర్. కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3 గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిర్మాత టి. గణపతి రెడ్డి లావిష్ గా నిర్మిస్తున్నారు.

గోల్డ్ లైన్ క్రియేషన్స్, ప్రవల్లిక యోగి కో - ప్రొడ్యూసర్. బ్లెడ్ అండ్ స్టెత్ తో ఉన్న అశ్విన్ బాబు లుక్ సినిమాపై క్యురియాసిటీని పెంచింది.

ఈ చిత్రంలో సాయి రోణక్ కేమియో పాత్ర లో కనిపించనున్నారు. ఈ చిత్రంలో అశ్విన్ బాబు తో పాటు, రియా సుమన్, అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్, ఖేడేకర్, అభినయ, అజయ్, విటి.వి. గణేష్, యెష్నా చౌదరి, సుదర్శన్, శకలక శంకర్, రాఘవ, అమర దీప్, అభిత్ భూషణ్, నాగి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. గౌర హరి మ్యూజిక్ అందిస్తుండగా, ఎం. ఎన్ బాల్ రెడ్డి డీవోపీ, %వీ =% వర్మా ఎడిటర్. సురేష్ భీమగని ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. ఈ చిత్రం 90% షూటింగ్ పూర్తి చేసుకుంది. బేలన్స్ షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్, పూర్తి చేసుకుని, త్వరలో మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేస్తారు.


## 'గుడ్ బ్యాడ్ అగ్లీ' పవర్ ఫుల్ హై-ఆక్టేన్ యాక్షన్ ట్రైలర్

ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ కోలీవుడ్ ఐకాన్ అజిత్ కుమార్ హీరో గా నిర్మించిన మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్ట్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉంది. టి-సిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ హై-ప్రొఫైల్ మూవీ ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ తో సంచలనం సృష్టించింది. తాజాగా మేకర్స్ తెలుగు ట్రైలర్ ని రిలీజ్ చేశారు. హీరో అజిత్‌ను డిఫరెంట్ అవతార్స్‌లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో ప్రజెంట్ చేసి ట్రైలర్ అదిరిపోయింది. తన కొడుకును కాపాడుకోవడానికి తన వైలెంట్ పాస్ట్‌కి తిరిగి వచ్చే పాత్రలో అజిత్ క్యారెక్టరైజేషన్ చాలా క్యురియాసిటీని పెంచింది. భయాన్నే భయపెడతాడనే డైలాగ్ హీరో క్యారెక్టర్ ఎంత పవర్ ఫుల్ గా వుండబోతోంది సూచిస్తోంది. డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్, అజిత్ స్వాగ్ ని మెస్మరైజింగ్‌గా ప్రజెంట్ చేశారు. ట్రైలర్ అద్భుతమైన విజువల్స్, పవర్ ఫుల్ డైలాగ్స్, యాక్షన్ అజిత్ అభిమానులను కట్టిపడేశాయి. ట్రైలర్ లో త్రిష కృష్ణన్, అర్జున్ దాస్, ప్రభు, ప్రసన్న, సునీల్ కీలక పాత్రల్లో కనిపించారు. అభినందన్ రామానుజం సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది, జి.వి. ప్రకాష్ కుమార్ నేపథ్య సంగీతం ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ప్రొడక్షన్ వాల్యూస్ చాలా గ్రాండియర్ గా వున్నాయి.



## 'పెద్ది' గ్రౌండ్ బ్రేకింగ్ ఫస్ట్ షాట్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ పెద్ది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా టైటిల్, రెండు అద్భుతమైన ఫస్ట్-లుక్ పోస్టర్ల తో హ్యూజ్ బజ్ సృష్టించాయి. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. శ్రీరామ నవమి శుభ సందర్భంగా నిర్మాతలు ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేశారు. సినిమా విడుదల తేదీని కూడా అనౌన్స్ చేశారు. పెద్ది కోసం భారీ సంఖ్యలో జనం నినాదాలు చేయడంతో ఫస్ట్ షాట్ ఎక్సయిటింగ్ గా ప్రారంభమవుతుంది. రామ్ చరణ్ పెద్ది పాత్రలో సిగార్ తాగుతూ భుజంపై బ్యాట్ తో క్రికెట్ మైదానంలోకి పవర్ ఫుల్ గా అడుగుపెడతారు. అతని ఎంట్రీ ఐకానిక్ గా వుంది. "ఒకటే పని సేసే నాకి... ఒకేనాక బతికే నాకి... ఇంత పెద్ద బతుకెందుకు... ఏదైనా ఈ నేల మీద ఉన్నప్పుడే సేసేయాల... పుట్టామా యేటి మళ్ళీ... సెప్మి..."అంటూ పెద్ది చెప్పిన డైలాగ్ అదిరిపోయింది. పరిగెత్తుకుంటూ, విశాలమైన వరి పొలాల గుండా దూకడం, చివరకు క్రికెట్ మైదానంలోకి అడుగు పెట్టడం, క్రీజు నుండి బయటకు అడుగుపెట్టి, బ్యాట్ హ్యాండిల్‌ను నేలకు కొట్టి, బంతిని మైదానం దాటించడం.. గూస్‌బంప్స్ తెప్పించింది. మొదటి షాట్ అడ్రినలిన్-చార్జ్ మూమెంట్ అందిస్తుంది.

పొడవాటి జుట్టు, రగ్గడ్ గడ్డం, నోస్ రింగ్‌తో కూడిన రామ్ చరణ్ ఇంటెన్స్ న్యూ లుక్ క్యారెక్టర్ రా నెస్ ని తెలియేస్తోంది. అతని డైలాగ్ డెలివరీ, డిక్షన్, కమాండింగ్ బాడీ లాంగ్వేజ్ అద్భుతంగా వున్నాయి.

## 'గోదారి గట్టుపైన' సుమంత్ ప్రభాస్



మేమ్ ఫేమస్ తో స్ట్రాంగ్ డెబ్యు చేసిన న్యూ ఏజ్ యాక్టర్ సుమంత్ ప్రభాస్, ఒక ఎక్సయిటింగ్ న్యూ ప్రాజెక్ట్ తో రాబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ కు ఫస్ట్ వెంచర్. ఎమ్.ఆర్. ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తుండగా, జగపతి బాబు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. నిర్మాతలు ఈ సినిమా టైటిల్ 'గోదారి గట్టుపైన'ను రివీల్ చేశారు, ఇది సంక్రాంతికి వస్తున్నాం లోని హిట్ పాట ద్వారా ఇప్పటికే ప్రజాదరణ పొందిన టైటిల్. టైటిల్ లోగో విజువల్ ఎట్రాక్టివ్ గా వుంది, పోస్టర్ ప్రశాంతమైన గోదావరి ప్రాంతాన్ని అందంగా ప్రజెంట్ చేసింది. టైటిల్, పోస్టర్ రెండింటి డిజైన్ ప్లజెంట్ గా వుంది. "ఒక చల్లని సాయంత్రం వేళ ప్రశాంతమైన గోదావరి నది ఒడ్డున మీ స్నేహితులతో కూర్చుని సమయం గడపడం ఎంత ప్రశాంతంగా ఉంటుందో? మా సినిమా కూడా అంతే ప్రశాంతంగా ఉంటుంది. రిలాక్స్‌గా, అందమైన భావోద్వేగాలతో నిండి ఉంటుంది. గోదావరి జిల్లాల వేల్పూరు, రేలంగి, భీమవరం నేపథ్యంలో సెట్ చేయబడిన స్వచ్ఛమైన చిత్రానికి గోదారి గట్టుపైన అని పేరు పెట్టారు. పశ్చిమ గోదావరి ప్రాంతంలోని సుందరమైన ప్రకృతి దృశ్యాలు సినిమా విజువల్ గ్రాండియర్ లో పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి" అని చిత్ర దర్శకుడు చెప్పారు.



## ఉత్కంఠను కలిగించే మర్డర్ మిస్టరీ 'తత్వం'

తత్వం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసిన ప్రముఖ దర్శకుడు మారుతి, కల్ట్ ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్. సినిమా చూస్తున్నంత సేపు వాళ్లని ఎంగేజ్ చేయగలిగితే ఆ సినిమా చిన్నదైనా పెద్ద విజయాన్ని అందిస్తారు ప్రేక్షకులు. ముఖ్యంగా మర్డర్ మిస్టరీ జానర్ సినిమాల్లో ఉండే ఉత్కంఠ, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటుంది. ఇప్పుడు ఇదే కోవలో ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ కలిగించే అంశాలతో రాబోతున్న చిత్రం 'తత్వం'. దినేష్ తేజ్, దష్విక.కె హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో వంశీ సీమకుర్తి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు మారుతి, నిర్మాత ఎస్‌కేఎన్ తమ సోషల్ మీడియా ద్వారా విడుదల చేసి చిత్రబృందానికి ఆల్ ద బెస్ట్ చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ '' మా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసిన మారుతి, ఎస్‌కేఎన్‌లకు మా ధన్యవాదాలు. పెళ్లి చూపుల కోసమని ఓ గ్రామానికి వెళ్లిన హీరో, ఆ ఊరిలో జరిగిన హత్యల కేసులో ఎలా ఇరుక్కున్నాడు? ఆ కేసుల నుంచి ఎలా బయటపడ్డాడు? ఈ పరిణామాల మధ్యలో అతను తెలుసుకున్న తత్వం ఏమిటి? అనేది ఈ చిత్ర కథ. ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా, ఆసక్తిగా ఉంటుంది' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ '' ఈతరం ప్రేక్షకులకు కావాలసిన అంశాలతో పాటు సినిమా చూసేటప్పుడు ఉండే ఉత్కంఠ ఈ చిత్రంలో ఉంటుంది. ముఖ్యంగా ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే హైలైట్‌గా ఉంటుంది.



## రోమ్ కామ్ ఎంటర్‌టైనర్‌గా వర్జిన్ బాయ్స్

ఈ సమ్మర్ లో ప్రేక్షకులను నవ్వుల వర్షంతో ముంచెత్తేందుకు సిద్ధమైన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'వర్జిన్ బాయ్స్' సినిమా రిలీజ్‌కు సిద్ధమైంది. గీతానంద్-మిత్రా శర్మ హీరో హీరోయిన్లుగా రాజ్ గురు ఫిలిమ్స్ పతాకంపై రాజా దరపునేని నిర్మాతగా, దయానంద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం యువతను ఆకర్షించే కథాంశంతో హాట్ టాపిక్‌గా మారింది. స్మరణ్ సాయి, మార్తాండ్ కె వెంకటేష్, వెంకట ప్రసాద్ లాంటి టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. సినిమా పోస్టర్ చూస్తుంటేనే దాని ఫన్ ఎలిమెంట్ ఏంటో అర్థమవుతుంది. ఓ అందమైన అమ్మాయి ముఖం, అందులో ఆమె పెదాలపై ముగ్గురు యువకులు విభిన్న శైలిలో కనిపించడం ఆకర్షణీయంగా ఉంది. పోస్టర్ చూస్తుంటే చాలా క్రేజీ వైబ్స్ వస్తున్నాయి. ఈ పోస్టర్ లో అమ్మాయి పెదాలపై ఒకరు కలర్‌ఫుల్ షార్ట్స్‌లో, మరొకరు స్కేట్‌బోర్డ్‌తో, మరోకరు మ్యాగజైన్‌తో నవ్వుతూ కనిపించడం ఈ సినిమా యొక్క హాస్య రాగాన్ని సూచిస్తోంది. 'బ్రో.. ఆర్ యు వర్జిన్?' అనే ట్యాగ్‌లైన్‌తో ఈ సినిమా యువతలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఈ సినిమా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైన్ మెంట్‌గా రూపొందుతోందని తెలుస్తోంది. ఈ చిత్రం భారీ ఎత్తున ప్రమోషన్‌లు చేస్తోంది. ఈ సమ్మర్‌లో విడుదల కానున్న ఈ సినిమా బాక్స్‌ఆఫీస్ వద్ద ఘన విజయం సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. యువకుల మధ్య నడిచే రొమాన్స్, కామెడీ, ఎమోషన్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించే అవకాశం ఉంది.మొత్తానికి పోస్టర్ అంచనాలను పెంచేసింది. పోస్టర్ చూస్తుంటే ఈ సినిమా భారీ హిట్ కానుందని తెలుస్తుంది. త్వరలో రిలీజ్ డేట్ పై క్లారిటీ రానుంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**